# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



News Portal Designing
Epaper Designing &
Web Hosting

Vn Media

+91 8099779988
vntelugudaily@gmail.com



సంపుటి : 3 సంచిక : 291 ఆదివారం 1 మార్చి 2026 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


## రైతులను నాశనం చేస్తున్న భారత్, అమెరికా ఒప్పందం



- వ్యవసాయ రంగంపై భిన్నాభిప్రాయాల కారణంగా నాలుగు నెలలు నిలిచిన ఒప్పందం
- 15 నిమిషాల్లో ఎలా పూర్తయింది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్న
- ప్రతి సంవత్సరం భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన యూఎస్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంది

## 'ఇకపై హార్డ్‌వేర్ రంగంలోనూ భారత్ సత్తా'



- సెమీకండక్టర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ
- సెమీకండర్టర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ
- రూ.22,516 కోట్లతో ప్లాంట్ ఏర్పాటుచేసిన మైక్రాన్ టెక్నాలజీ?



## పశ్చిమాసియా గగనతలం మూసివేత

- అన్ని విమాన సర్వీసులు రద్దు
- ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పశ్చిమాసియా రణరంగాన్ని తలపిస్తోంది
- భద్రతా కారణాల దృష్ట్యా పలు దేశాలు తమ గగనతలాన్ని మూసేశాయి
- ఫలితంగా మిడిల్ ఈస్ట్ గుండా వెళ్లే అన్ని విమాన సర్వీసులు రద్దయ్యాయి.




## పీఠానికి కేటాయించిన భూముల్లో జలమండలి నిర్మాణ పనులు చేపట్టవద్దు

- శారదాపీఠం భూములపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం
- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- జలమండలికి పీఠం భూముల కేటాయింపు తక్షణమే రద్దు చేయాలన్న ముఖ్యమంత్రి
- జలమండలి నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి అసహనం

హైదరాబాద్

తెలంగాణలోని శారదాఫీఠం భూముల అంశానికి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. భూములను శారదా పీఠానికే కొనసాగించాలని ఆదేశించారు. అదే సమయంలో జలమండలికి భూ కేటాయింపులు రద్దు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారుల సీఎం రేవంత్ సమావేశం అయ్యారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా శారదాపీఠం భూముల అంశంపై సీఎం ఆరా తీశారు. ఈ క్రమంలోనే నిర్మాణాల తాజా స్థితిని తెలియజేయనందుకు అధికారులపై - మిగతా3లో


# ప్రజారోగ్య వ్యవస్థపై ప్రత్యేక దృష్టి

- తెలంగాణ ప్రజలకు సూపర్ న్యూస్..
- సీఎం రేవంత్ కీలక నిర్ణయం..
- ప్రతీ ఒక్క మహిళ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని..
- డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ను రూపొందించనుంది
- అదేంటో తెలుసుకోవాలంటే..
- జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిషన్ పురోగతిని ప్రజల ముందుకు తీసుకువస్తారు
- జూన్ 7న ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు



హైదరాబాద్

తెలంగాణలో ప్రజారోగ్య వ్యవస్థను గ్రామస్థాయి నుంచి నగరాల వరకు బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల సమగ్ర ఆరోగ్య ఉద్యమాన్ని ప్రకటించింది. మహిళలు, చిన్నారులు, వృద్ధులను కేంద్రీకరించి మార్చి 2 నుంచి జూన్ 9 వరకు హెల్త్ మిషన్--100 పేరుతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయనుంది. ఈ మిషన్‌లో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు టీ-డయాగ్నస్టిక్స్ ద్వారా సుమారు 30 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. దాదాపు 42 లక్షల గ్రామీణ మహిళలకు డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, వారి ఆరోగ్య వివరాలను - మిగతా3లో



## తుది 'జాబితా' విడుదల.. ఓటర్లలో టెన్షన్!

- బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) విడతల వారీగా ఈ జాబితాలను సేకరించి, ఆయా కేంద్రాల్లో ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచారు.
- ఈ సవరణ ప్రక్రియలో దాదాపు 60 లక్షల మంది ఓటర్ల పేర్లపై సందిగ్ధత నెలకొనడం సర్వత్రా ఆందోళన
- ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో జాబితా అప్‌లోడ్ అయ్యేలోపు క్షేత్రస్థాయిలో పారదర్శకతను పెంచేందుకే ఆఫ్‌లైన్ పద్ధతికి ప్రాధాన్యత ఇచ్చామని ఎన్నికల సంఘం స్పష్టం

## మాకో సీటు కావాలంటూ ఢిల్లీ చుట్టూ

# ప్రదక్షిణలు



- తెలంగాణలో రెండు స్థానాలు ఖాళీ అవుతుండటంతో అధికార కాంగ్రెస్ లో ఆశావహుల జాబితా పెద్దగానే కనిపిస్తోంది
- ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రెండు స్థానాలనూ దక్కించుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తుండటంతో ఆశావహులు ఢిల్లీకి చక్కర్లు
- ప్రస్తుత సభ్యుడు అభిషేక్ మను సింఘ్వీకి పార్టీ మరోసారి అవకాశం కల్పించడం ఖాయంగా కనిపిస్తోంది

హైదరాబాద్

రాజ్యసభకు నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణలో రెండు స్థానాలు ఖాళీ అవుతుండటంతో అధికార కాంగ్రెస్ లో ఆశావహుల జాబితా పెద్దగానే కనిపిస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రెండు స్థానాలనూ దక్కించుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తుండటంతో ఆశావహులు ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారు. నామినేషన్ల దాఖలుకు మార్చ్ 5 తుది గడువు కావడంతో అభ్యర్థులెవరన్న ఆసక్తి ఇప్పుడు సర్వత్రా కనిపిస్తోంది. ప్రస్తుత సభ్యుడు అభిషేక్ మను సింఘ్వీకి పార్టీ మరోసారి అవకాశం కల్పించడం ఖాయంగా కనిపిస్తోంది. సీనియర్ నేత అవడం, న్యాయవాదిగా సుప్రీంకోర్టులో పార్టీ తరఫున అనేక కేసుల్లో వాదించిన సేవలు ఆయనకు అదనపు అర్హతలు. కే కేశవరావు రాజీనామా తర్వాత ఏర్పడిన రెండేళ్ల స్వల్పకాలం మాత్రమే ఆయనకు అవకాశం దక్కింది. అందువల్ల - మిగతా3లో



## కాంగ్రెస్ దేశ ప్రతిష్ఠను దిగజార్చుతోంది

- ముస్లిం లీగ్‌లా ద్వేషపూరిత రాజకీయాలు చేస్తోంది
- రాజస్థాన్ పర్యటనలో ప్రధాని మోదీ
- హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం
- కాంగ్రెస్‌పై ఘాటు విమర్శలు
- "భారతదేశంపై ముస్లిం లీగ్‌కు ఉన్న విద్వేషమే దేశ విభజనకు కారణమైంది
- యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి ఏఐ సమ్మిట్‌లో నిరసనలు వ్యక్తం చేశారు

## విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయండి

- విద్యా రంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి?
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్
- విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకు?



హైదరాబాద్

టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గు చేటువిద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇది.అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్ కు విలువేముంది, విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకు?చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా,కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుండి 45కు పెంచడం దుర్మార్గం.పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇది.ఉపాధ్యాయులను అవమానించిన విద్యా కమిషన్‌స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి - మిగతా3లో

# ‘ఇకపై హార్డ్‌వేర్ రంగంలోనూ భారత్ సత్తా’

గ్లోబల్ టెక్నాలజీ వాల్యూ చైన్‌లో భారత్ వేగంగా భాగం అవుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్ల వాణిజ్యంలో భారత్ కీలక పాత్ర పోషించబోతుందని మోదీ తెలిపారు. గుజరాత్‌లోని సానంద్‌లో ఏర్పాటు చేసిన మైక్రాన్ టెక్నాలజీ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రధాని మోదీ, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులతో కలిసి ప్లాంట్?ను సందర్శించారు. ఈ నేపథ్యంలో సెమీకండక్టర్ల విప్లవంలో భారత్ పాత్ర గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.

**మూడేళ్ల కిందటే కుదిరిన మీఖ**

ఈ ప్లాంట్‌కు సంబంధించిన ఎంవోయూ మూడేళ్ల కిందటే జరిగింది. ఇందులో అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్‌కు చెందిన పనులు జరుగుతాయని మోదీ తెలిపారు. అమెరికాకు చెందిన మైక్రాన్ టెక్నాలజీ రూ. 22 వేల 516 కోట్ల భారీ పెట్టుబడితో ఈ కేంద్రాన్ని నెలకొల్పినట్టు వెల్లడించారు. ఈ ప్లాంట్‌లో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభం కావడం ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్ల వాణిజ్యంలో భారత్ పాత్రను బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. గత శతాబ్దాన్ని చమురు నియంత్రిస్తే ఈ శతాబ్దాన్ని సెమికండక్టర్లు నియంత్రిస్తాయని అభిప్రాయపడ్డారు.

‘10, 11 ఏళ్ల క్రితం భారత్‌లో ‘డేటా’, ‘చిప్స్’ గురించిన చర్చ కేవలం కొన్ని వర్గాలకే పరిమితమైంది. టెక్నాలజీ గురించి మాట్లాడుకున్నప్పుడు మన చర్చలు ఎక్కువగా ఐటీ సేవల చుట్టూనే తిరిగేవి. కానీ ఈరోజు చూడండి, సాఫ్ట్‌వేర్ రంగానికి పేరుగాంచిన భారత్ ఇప్పుడు ‘హార్డ్‌వేర్’ రంగంలో



కూడా తన ఉనికిని చాటుకుంటూ శక్తిమంతంగా మారుతోంది. ఈరోజు సానంద్‌లో సరికొత్త భవిష్యత్తు ఆవిర్భవించడాన్ని మనం చూస్తున్నాం. మైక్రాన్ సంస్థకు చెందిన ఈ ఏటీఎంపీ ఫెసిలిటీలో వాణిజ్యపరమైన ఉత్పత్తి ప్రారంభం కావడం అనేది గ్లోబల్ టెక్నాలజీ వాల్యూ చైన్‌లో భారతదేశ పాత్రను మరింత బలోపేతం చేయనుంది. నేడు భారత్ అత్యంత వేగంగా ‘గ్లోబల్ సెమీకండక్టర్ వాల్యూ చైన్’లో అంతర్భాగమవుతోంది’ అని మోదీ తెలిపారు.

అప్పుడు చమురు– ఇప్పుడు మైక్రోచిప్?

అలాగే ఒకప్పుడు ప్రపంచాన్ని చమురు నియంత్రించేదని, ఇప్పుడు మైక్రోచిప్?ల కాలం నడుస్తుందని మోదీ అన్నారు. ‘ఇది ఏఐ విప్లవ శతాబ్దం. ఈ విప్లవానికి సెమీకండక్టర్ అనేది ఒక వారధిలాగా పని చేస్తుంది. ప్రపంచాన్ని గత శతాబ్దంలో చమురు నియంత్రిస్తే, ఈ శతాబ్దాన్ని సెమీకండక్టర్లు నియంత్రిస్తాయి. ఇది ఆమెరికా– భారత్ మధ్య బలమైన సహకారం, భాగస్వామ్యాన్ని కూడా సూచిస్తుంది. ఇది అత్యంత కీలకమైంది. ముఖ్యంగా ాా×, చిప్స్ రంగాలలో ఈ రెండు టెక్నాలజీలకు సరఫరా గొలుసులు భద్రపరచడానికి ప్రపంచం మొత్తం కృషి చేస్తోంది. అలాగే ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు కూడా ఈ లక్ష్యం కోసం పనిచేస్తున్నాయి. ఏఐ సమ్మిట్ సందర్భంగా అమెరికా– భారత్ మధ్య పాక్స్ సిలికా చొరవ ఈ దిశలో మరొక అడుగు లాంటిదే. మా ఉమ్మడి ప్రయత్నాలు ప్రపంచ ముఖ్యమైన ఖనిజాల సరఫరా గొలుసును మరింత సురక్షితంగా చేస్తాయి. భారతదేశ సెమీకండక్టర్ తయారీ ప్రయాణంలో ఈ ప్రారంభోత్సవం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది’ అని మోదీ అన్నారు.

**2023లో శంకుస్థాపన!**

కాగా, 2023 సెప్టెంబర్?లో ఈ ప్లాంట్?నకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఇండియా సెమీకండక్టర్ మిషన్?లో మొదటి ప్రతిపాదనగా ఈ ప్రాజెక్ట్?ను ఆమోదించారు. రూ. 22,500 కోట్లకు పైగా వ్యయంతో దీని నిర్మాణం జరిగింది. ఇది దేశంలో వ్యూహాత్మక సెమీకండక్టర్ పెట్టుబడులను ట్రాక్ చేయడంలో ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత దాదాపు 5 లక్షల చదరపు అడుగుల క్లీన్‌రూమ్ స్పేస్ కలిగి ఉంటుంది. దీంతో ప్రపంచంలోనే అతిపెద్ద క్లీన్‌రూమ్‌లలో ఒకటిగా ఇది మారనుంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెమరీ స్టోరేజ్, హై స్పీడ్ పెర్ఫార్మెన్స్ లాంటి సేవలు అందించేందుకు అందుబాటులోకి రానుంది.

# రైతులను నాశనం చేస్తున్న భారత్, అమెరికా ఒప్పందం

భారత్, అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశ రైతులను నాశనం చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఏటా భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన అమెరికా ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని గాంధీ అన్నారు. ఈ మేరకు పంజాబ్?లో బర్నాలాలో జరిగిన మజ్దూర్ కిసాన్ మహా ర్యాలీలో పాల్గొన్న రాహుల్, పలు వ్యాఖ్యలు చేశారు.

వ్యవసాయ రంగంపై భిన్నాభిప్రాయాల కారణంగా ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయిందని ఆరోపించారు రాహుల్ గాంధీ. “పెద్ద ప్రశ్న తలెత్తుతుంది, ప్రధానమంత్రి నాలుగు నెలలుగా చేయని పని, ఆయన 15 నిమిషాల్లో ఎందుకు చేశారు?” అని ఆయన అన్నారు. వాణిజ్య ఒప్పందం అకస్మాత్తుగా ఎలా కుదిరిందని పశ్నించారు. ప్రతి సంవత్సరం భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన యూఎస్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని మోదీ ట్రంప్‌నకు హామీ ఇచ్చారని ఆరోపించారు.

**ఆ పుస్తకం కోసం మాట్లాడాలని అనుకున్నా!**

మాజీ ఆర్మీ చీఫ్ మనోజ్ నరవణే పుస్తకంపై మాట్లాడాలని అనుకున్నానని, కానీ ఇటీవల లోక్‌సభలో మాట్లాడటానికి తనకు అనుమతి ఇవ్వలేదని రాహుల్ గాంధీ తెలిపారు. సరిహద్దు సమీపంలో చైనా దళాల కదలికల సమయంలో రాజకీయ నాయకత్వం నుంచి స్పందన లేకపోవడాన్ని ఆ పుస్తకం వివరించిందని ఆయన పేర్కొన్నారు. అయితే ఇప్పటికే పలుమార్లు రాహుల్ గాంధీ, భారత్– అమెరికా ఒప్పందంపై మాట్లాడారు. ఇటీవల అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో కేంద్ర ప్రభుత్వం రైతులకు ద్రోహం చేస్తోందని



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దీర్ఘకాలంలో భారత వ్యవసాయ రంగంపై పట్టు సాధించడానికి మరొక దేశాన్ని అనుమతిస్తున్నారా అని ప్రశ్నించారు.

**ఆధారపడేలా చేయదా?**

డ్రైడ్ డిస్టిలరీస్ గ్రెయిన్స్‌ను దిగుమతి చేసుకోవడం అంటే జన్యుమార్పిడి చేసిన అమెరికా మొక్కజొన్నను పాడి ఉత్పత్తిదారులకు అందించడమేనని రాహుల్? ఎక్స్?లో రాసుకొచ్చారు. ఇది దేశ పాల ఉత్పత్తులను అమెరికా వ్యవసాయ పరిశ్రమపై ఆధారపడేలా చేయదా అని ప్రశ్నించారు. సోయా నూనె దిగుమతికి అనుమతిస్తే, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ సహా దేశవ్యాప్తంగా ఉన్న సోయా రైతులపై ప్రభావం ఉండదా అని నిలదీశారు.

అదనపు ఉత్పత్తులు అంటే పప్పుధాన్యాలు సహా ఇతర పంటలను దిగుమతులకు భారత మార్కెట్‌ను తెరవాలనే ఒత్తిడిని సూచిస్తోందని రాహుల్ తెలిపారు. వాణిజ్యయేతర అడ్డంకులను తొలగిస్తామంటే భవిష్యత్తులో జన్యుమార్పిడి పంటలపై భారత్ తన వైఖరిని మార్చుకుంటుందా అని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రభుత్వం రైతులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా!**

ఆ తర్వాత అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆరోపించారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు.

ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్? గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ? ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్? గాంధీ విమర్శించారు.

# కాంగ్రెస్ దేశ ప్రతిష్ఠను దిగజార్చుతోంది

ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ చొక్కాలు విప్పి చేపట్టిన నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ శనివారం మండిపడ్డారు. కాంగ్రెస్ ఇప్పుడు ‘ముస్లిం లీగ్?–మావోయిస్ట్ కాంగ్రెస్’గా మారిందని, దేశప్రతిష్ఠను దిగజార్చేందుకు ఎక్కడ వీలైతే అక్కడ చొరబడేందుకు ప్రయత్నిస్తోందని ఆయన విమర్శిం చ –ారు. రాజస్థాన్‌లోని అజ్మీర్ కాయద్ విశ్రామ్ స్థల్?లో జరిగిన ర్యాలీలో మాట్లాడిన ఆయన కాంగ్రెస్?పై విరుచుకుపడ్డారు.

“భారతదేశంపై ముస్లిం లీగ్‌కు ఉన్న విద్వేషమే దేశ విభజనకు కారణమైంది. నేడు కాంగ్రెస్ కూడా అదే రీతిలో వ్యవహరిస్తోంది. యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి ఏఐ సమ్మిట్‌లో నిరసనలు వ్యక్తం చేశారు. వాస్తవానికి వాళ్లు విదేశీ ప్రతినిధుల ముందు భారతదేశాన్ని అవమానించడానికి నాటకాలు ఆడారు. ఏఐ సమ్మిట్?ను చూసి దేశ ప్రజలు గర్వపడుతూ ఉంటే, కాంగ్రెస్ మాత్రం విదేశీ అతిథుల ముందు దేశాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నించింది. కాంగ్రెస్? దేశవ్యాప్తంగా వరుసగా ఎన్నికల్లో ఓడిపోతోంది. ఆ కోపంతోనే దేశ ప్రతిష్టను దెబ్బతీస్తూ ప్రతీకారం తీర్చుకుంటోంది. ఒకప్పుడు కాంగ్రెస్? ఐఎన్?సీ (ఇండియన్ నేషనల్? కాంగ్రెస్?)గా ప్రసిద్ధి చెందింది. కానీ నేడు ఐఎన్?సీ లేదు. అది ఎంఎంసీ (ముస్లింలీగ్?– మావోయిస్టు కాంగ్రెస్?)గా మారింది.”

మరోవైపు ‘మావోయిస్టులు కూడా భారతదేశ శ్రేయస్సును, మన రాజ్యాంగాన్ని, మన విజయవంతమైన ప్రజాస్వామ్యాన్ని చూసి అసూయ పడతారు. వారు మనపై దాడులు చేస్తారు.



అదే విధంగా కాంగ్రెస్ కూడా దేశాన్ని కించపరిచేందుకు, అప్రతిష్ఠపాలు చేసేందుకు ఎక్కడికైనా చొరబడుతుంది’ అని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ చేసిన తప్పులను దేశం ఎన్నటికీ క్షమించదని, దేశాన్ని అప్రతిష్ఠపాలు చేయడం, సాయుధ దళాలను బలహీనపరచడం ప్రతిపక్ష పార్టీకి పాత అలవాటేనని ప్రధాని అన్నారు. ‘మన సాయుధ దళాలు తమ పరాక్రమంతో ప్రపంచ గుర్తింపు పొందాయి. కానీ కాంగ్రెస్ నేతలు, మన ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలనే పదేపదే వినిపించారు. దేశానికి ఏది మంచిదో, దేశానికి, పౌరులకు ఏది ప్రయోజనకరమో కాంగ్రెస్ వాటన్నింటినీ వ్యతిరేకిస్తుంది. అందుకే ఈ రోజు దేశం కాంగ్రెస్?కు తగిన బుద్ధి చెబుతోంది’ అని మోదీ పేర్కొన్నారు.

**లీకేజీలకు చెక్?**

రాజస్థాన్‌లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పుడు పేపర్ లీకేలు యువత భవిష్యత్తును అంధకారం చేశాయని, ప్రస్తుత బీజేపీ సర్కార్ వాటికి అడ్డుకట్ట వేసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుమారు 21వేల మంది యువతకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఆయన, “గతంలో పేపర్ లీకేజీ వార్తలు వినేవాళ్లం. ఇప్పుడు నియామక పత్రాల పంపిణీ చూస్తున్నాం” అన్నారు.

**ఆడబిడ్డల కోసం**

ఇక మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, దేశవ్యాప్తంగా గర్భాశయ క్యాన్సర్? నివారణ కోసం హెచ్?పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అజ్మీర్?లో ప్రధాని మోదీ ప్రారంభించారు. 14 ఏళ్ల వయస్సున్న బాలికలకు ఈ టీకాలను ఉచితంగా అందించే కార్యక్రమం 1.15 కోట్ల మందికి లబ్ధి చేకూరనుందని ఆయన చెప్పారు. రాజస్థాన్?లో రూ. 16,680 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేసిన ఆయన, నేడు ఆ రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధితో దూసుకుపోతోందని అన్నారు. కాగా, మార్కెట్‌లో వేల రూపాయల ఖరీదు చేసే ఈ వ్యాక్సిన్?ను, ప్రభుత్వం నేడు ఉచితంగా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో, (ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు (ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు), సబ్–డిస్ట్రిక్ట్, జిల్లా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు) అలాగే ప్రభుత్వ వైద్య కళాశాల్లో ఈ టీకా ఉచితంగా అందుబాటులో ఉంటుంది. తల్లిదండ్రులు లేదా సంరక్షకుల నుంచి ‘ఇన్ఫార్మ్డ్ కన్సెంట్’ తీసుకున్న తర్వాతే ఈ వ్యాక్సినేషన్? టీకా ఇవ్వనున్నారు.

## హాస్టల్‌లో అసభ్యకర ప్రవర్తన.. విద్యార్థినిని బహిష్కరించిన యూనివర్సిటీ

**భోపాల్:** యూనివర్సిటీలో చదువుతున్న ఒక విద్యార్థిని హాస్టల్‌లో అసభ్యకరంగా, అభ్యంతరకరంగా ప్రవర్తించింది. దీంతో తోటి లేడీ స్టూడెంట్స్ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ హాస్టల్ నుంచి ఆ యువతిని బహిష్కరించారు. (బఅఅజవతీంఙఎ వఙజూవశ్రీం టవఖ్రీవ ాబఽవత్) మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈ సంఘటన జరిగింది. దేవి అహల్య విశ్వవిద్యాలయంలో ఒక యువతి మొదటి సంవత్సరం చదువుతున్నది. క్యాంపస్‌లోని హాస్టల్‌లో నివసిస్తున్న ఆమె అనుచితంగా ప్రవర్తిస్తున్నది. మగవారితో వీడియో కాల్స్ మాట్లాడుతూ అసభ్యకర చేష్టలు చేస్తున్నది. అలాగే మొబైల్ అప్లికేషన్ ద్వారా తెలియని




పురుషులతో స్నేహం చేసి మాట్లాడాలని లేడీ స్టూడెంట్స్‌ను ప్రోత్సహిస్తున్నది. కాగా, ఆ విద్యార్థినిపై పలు ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చాయి. దీంతో దర్యాప్తు కోసం అంతర్గత విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ యువతి గదిలో హాస్టల్ వార్డెన్ సోదా చేశారు. అభ్యంతరకరమైన వస్తువులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఆ విద్యార్థిని వల్ల హాస్టల్‌లోని ఇతర విద్యార్థినులకు తీవ్రమైన సమస్యలు తలెత్తవచ్చుని దేవి అహల్య యూనివర్సిటీ యాజమాన్యం భావించింది. ఈ నేపథ్యంలో ఆ యువతిని వెంటనే హాస్టల్ నుంచి బహిష్కరించినట్లు వైస్ ఛాన్సలర్ రాకేష్ సింఘై తెలిపారు.

## పశ్చిమాసియా గగనతలం మూసివేత



ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇరాన్?పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు మిస్సైళ్లతో విరుచుకపడుతున్నాయి. మరోవైపు అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ రాకెట్ల వర్షం కురిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రాంతంలో విమాన సర్వీసులు పూర్తిగా స్తంభించిపోయాయి. భద్రతా కారణాల దృష్ట్యా భారత్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దుబాయ్, టర్కీ సహా పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే దుబాయ్, దోహా వంటి అంతర్జాతీయ విమాన విమానాశ్రయాల్లోనే భారీ సంఖ్యలో ప్రయాణికులు చిక్కుకుపోయారు.

**భారతీయ విమానయాన సంస్థలపై ప్రభావం**

ఇరాన్–అమెరికా, ఇజ్రాయెల్ పరస్పర దాడుల ప్రభావం భారతీయ విమానయాన సంస్థలపై పడింది. మధ్యప్రాచ్య దేశాలకు నడిచే అన్ని సర్వీసులను శనివారం అర్ధరాత్రి వరకు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఇండిగో ప్రకటించింది. “ఇరాన్, మధ్యప్రాచ్య గగనతలంలో విధిస్తున్న ఆంక్షల నేపథ్యంలో అటువేపు వెళ్లే, వచ్చే అన్ని విమానాలను రద్దు చేస్తున్నాం” అని ఇండిగో ట్వీట్ చేసింది. దీంతో దుబాయ్, జెడ్డా, దోహా, అబుదాబి, దమ్మామ్, బహ్రెయిన్, షార్జా, కువైట్, రస్ అల్–ఖైమా నగరాలకు సర్వీసులు నిలిచిపోయాయి. ప్రయాణికులు, సిబ్బంది భద్రతకే తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఇండిగో స్పష్టం చేసింది. మరోవైపు, గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల దృష్ట్యా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పశ్చిమాసియా వెళ్లే అన్ని అంతర్జాతీయ విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అనంతరం ఎయిర్ ఇండియా కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసింది. మధ్యప్రాచ్యంలోని అన్ని గమ్యస్థానాలకు విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. ప్రయాణికులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని సంస్థ హామీ ఇచ్చింది. దిల్లీ నుంచి ఇజ్రాయెల్ (టెల్ అవీవ్) వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం (ూ×139) గాలిలో ఉండగానే భద్రతా కారణాల దృష్ట్యా వెనక్కి మళ్లింది. దీన్ని ముంబైలో సురక్షితంగా పైలెట్లు ల్యాడ్ చేశారు. బోయింగ్ 777 విమానం గాలిలో సుమారు ఐదు గంటల పాటు ప్రయాణించింది. సౌదీ అరేబియా గగనతలంలో ఉన్న సమయంలో, ఇజ్రాయెల్ ఎయిర్‌స్పేస్ మూతపడటంతో పైలట్లు విమానాన్ని వెనక్కి మళ్లించారు. దీనివల్ల ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి ఎయిర్ ఇండియా విచారం వ్యక్తం చేసింది. గగనతలాల మూసివేత కారణంగా అనేక అంతర్జాతీయ విమానయాన సంస్థలు, విమానాలపై తీవ్ర ప్రభావం పడుతోందని ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ కూడా వెల్లడించింది.

**విదేశీ సర్వీసులు**

ఖతార్ ఎయిర్‌వేస్ తమ గగనతలం మూసివేత వల్ల దోహాకు రావాల్సిన, అక్కడి నుంచి వెళ్లాల్సిన అన్ని విమానాలను తాత్కాలికంగా రద్దు చేసింది. దుబాయ్ కేంద్రంగా నడిచే పలు సర్వీసులు నిలిచిపోయాయని, ప్రయాణికులు తమ విమాన స్థితిని ఆన్‌లైన్‌లో తనిఖీ చేసుకోవాలని ఎమిరేట్స్ సూచించింది. లెబనాన్, సిరియా, ఇరాక్, ఇరాన్,జోర్డాన్ దేశాలకు సోమవారం వరకు విమానాలను నిలిపివేసినట్లు టర్కిష్ ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. లండన్ నుంచి దుబాయ్‌కి వెళ్లే విమానాలను వర్జిన్ అట్లాంటిక్ ఎయిర్?లైన్స్ రద్దు చేసింది. ఇరాక్ మీదుగా వెళ్లే మార్గాన్ని మళ్లించడం వల్ల భారత్, మాల్దీవులు, రియాద్, దుబాయ్ వెళ్లే విమాన ప్రయాణ సమయం మరింత పెరుగుతుందని తెలిపింది. అత్యవసర పరిస్థితుల్లో దారి మళ్లించడానికి వీలుగా విమానాల్లో అదనపు ఇంధనాన్ని నింపుతున్నట్లు పేర్కొంది. డచ్ విమానయాన సంస్థ కేఎల్ఎం ఆదివారం నుంచి టెల్ అవీవ్‌కు విమానాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. యుద్ధ వల్ల వేలమంది ప్రయాణికులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. కొన్ని విమానయాన సంస్థలు విమాన మార్గాలను మళ్లించడం వల్ల ఇంధన ఖర్చులు పెరగడంతో పాటు, ప్రయాణ సమయం కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో రానున్న రోజుల్లో మరిన్ని విమాన సంస్థలు సర్వీసులను నిలిపివేసే అవకాశం ఉంది. దీంతో ప్రయాణికుల కష్టాలు మరింత పెరగనున్నాయి

## తుది ‘జాబితా’ విడుదల.. ఓటర్లలో టెన్షన్!

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగనున్న తరుణంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ముగింపు దశకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సమగ్ర ఓటర్ల జాబితా సవరణ(ఎస్ఐఆర్)లోని తుది ఓటర్ల జాబితా శనివారం అందుబాటులోకి వచ్చింది. ఈ జాబితాను ఆన్‌లైన్



పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడానికంటే ముందే నేరుగా పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారిగా కలకలం చెలరేగింది. తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో సరిచూసుకునేందుకు ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివస్తుండటంతో అన్ని జిల్లాల్లోనూ కోలాహలం నెలకొంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం తెల్లవారుజాము నుంచే ఓటర్ల జాబితా హార్డ్ కాపీలను జిల్లా మేజిస్ట్రేట్లు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు చేరవేశారు. అక్కడి నుంచి బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) విడతల వారీగా ఈ జాబితాలను సేకరించి, ఆయా కేంద్రాల్లో ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచారు. ముఖ్యంగా ఈ సవరణ ప్రక్రియలో దాదాపు 60 లక్షల మంది ఓటర్ల పేర్లపై సందిగ్ధత నెలకొనడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న ఈ ప్రక్రియలో భాగంగా ఈ పేర్లను ‘పరిశీలన’ విభాగంలో ఉంచారు. తాజాగా విడుదలైన తుది జాబితాలో వారిలో ఎంతమంది పేర్లు మనుగడలో ఉన్నాయి? ఇంకెంతమంది పేర్లు తొలగించారనే అంశం ఇప్పుడు రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో జాబితా అప్‌లోడ్ అయ్యేలోపు క్షేత్రస్థాయిలో పారదర్శకతను పెంచేందుకే ఆఫ్‌లైన్ పద్ధతికి ప్రాధాన్యత ఇచ్చామని ఎన్నికల సంఘం స్పష్టం చేసినప్పటికీ, ఓటర్లలో నెలకొన్న ఉత్కంఠ కారణంగా పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరుతున్నారు. తమ ఓటు హక్కు సురక్షితంగా ఉందో లేదోనన్న ఆందోళన ఓటర్లలో వ్యక్తమవుతోంది. మరోవైపు ఈ పరిణామం బెంగాల్ రాజకీయ వర్గాల్లో సెగలు పుట్టిస్తోంది. తుది జాబితా వెలువడటంతో అటు అధికార, ఇటు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు అప్రమత్తమయ్యారు. ప్రతి నియోజకవర్గంలోనూ బూత్‌ల వారీగా డేటాను విశ్లేషించేందుకు పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయికి చేరుకున్నారు. ఓట్ల తొలగింపుపై అప్పుడే ఆరోపణలు, ప్రత్యారోపణలు మొదలయ్యాయి. స్వల్ప మార్పులు కూడా గెలుపోటములను శాసించే అవకాశం ఉండటంతో, తమ పార్టీ మద్దతుదారులైన ఓటర్ల పేర్లను నిర్ధారించుకునే పనిలో పడ్డారు. ఎన్నికల సంఘం మాత్రం పారదర్శకతే తమ ప్రథమ కర్తవ్యమని పునరుద్ఘాటించింది. అర్హులైన ఓటర్ల పేర్లు ఎవరివైనా జాబితాలో లేకపోయినా లేదా ఏవైనా తప్పులున్నా తక్షణమే ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఆశ్రయించవచ్చని అధికారులు సూచించారు.

# మాకో సీటు కావాలంటూ ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు

-మొదటిపేజీ తరువాయి

ఇప్పుడు సింఘ్వీ పునర్నియామకం కేవలం లాంఛనం మాత్రమే. అసెంబ్లీలో సంఖ్యా బలం పరంగా కాంగ్రెస్ పార్టీకి ఒక రాజ్యసభ సునాయాసంగా దక్కుతుంది. పార్టీకున్న 66 స్థానాలకు తోడు సీపీఐ సభ్యుడు బలంతో పార్టీకి 67 స్థానాల బలముంది. 40 మంది మొదటి ప్రాధాన్యత ఓట్లతో ఒక అభ్యర్థి గెలిస్తే రెండో అభ్యర్థి గెలుకోసం మిగిలిన 27 మందితో పాటు మరో 13 మంది మద్దతు అవసరం. రాజ్యసభ ఎన్నిక కేంద్ర ఎన్నికల కమిషన్ పరిధిలో సీక్రెట్ బ్యాలెట్ పద్దతిలో జరుగుతుంది కాబట్టి పార్టీలు ఇచ్చే విప్ చెల్లదు. కాబట్టి ఇతరపార్టీల అభ్యర్థులు కూడా తమకు ఓటేస్తారని వ్యూహంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు. ఆలెక్కన బీఆరెస్ కు దూరంగా వుంటున్న రెబల్ ఎమ్మెల్యేలు కూడాతమకే ఓటేస్తే కాంగ్రెస్ విజయం నల్లేరుపై నడకే అవుతుంది. బీఆరెస్ ఒకవేళ పోటీ కి తమ అభ్యర్థిని బరిలోకి దింపినా బీజేపీ, ఎంఐఎంలు తటస్థాగా వుండే అవకాశాలే ఎక్కువ. కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందనుకుంటున్న ఆరెండో రాజ్య సభ స్థానానికి అభ్యర్థి ఎవరనేది ఇప్పుడు పార్టీ వర్గాల్లో పెద్ద చర్చ. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బరిలో నిలిపేందుకు రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారని సమాచారం. ఇండియా కూటమి అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి ఆయన పోటీలో నిలవడం, తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర సమర్థకులు కూడా ఐనందున ఆయన పోటీకి పెద్దగా అభ్యంతరాలుండవని సీఎం వ్యూహం. ఆకోనంలో బీఆరెస్ కూడా ఆయన్ను వ్యక్తిగతంగా వ్యతిరేకించే అవకాశాలు తక్కువ. బీఆరెస్ రెబల్స్ కి తద్వారా ఓ కారణం చూపుకునే అవకాశం కూడా దొరుకుతుంది.పార్టీలో చాలాకాలంగా అవకాశం కోసం ఎదురుచూస్తున్న సీనియర్లు వీ.



హనుమంతరావు, మధు యాష్కి గౌడ్, జీవన్ రెడ్డి లు తమకు అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి తమవంతు కృషిచేసామని ఇప్పడైనా తమను గుర్తించాలని హైకమాండ్ ను కన్విన్స్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ అవకాశం ఇవ్వడం ద్వారా ఢిల్లీలో తన పట్టు మరింత పెంచుకునే అవకాశం ఎక్కువగానే కనిపిస్తుంది. కే. కేశవరావు కూడా తన రెండేళ్ల రాజ్యసభ పదవీకాలాన్ని సిఘ్వీకోసం త్యాగం చేసినందున ఇప్పడు తనకు మరో అవకాశం ఇస్తరన్న అంచనాలో వున్నట్టు తెలుస్తోంది. వీరెవరికీ కాదు పార్టీ సామాజిక కోణంలో ఆలోచిస్తే మైనారిటి కోటాలో తనకు అవకాశం వస్తుందని షబ్బీర్ అలీ, ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే, జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సంపత్, ఎస్టీ సామాజిక వర్గంనుంచి జాతీయ స్థాయిలో పార్టీ తరఫున గిరిజన వర్గాల కార్యకలాపాల్లో క్రియాశీలకంగా పనిచేసిన బెలయ్య నాయక్ కి అవకాశం ఇస్తారన్న అంచనాల్లో ఆయా అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. చూడాలి పార్టీ ఎవరికి అవకాశం ఇస్తుందో.

# కేబీఆర్ పార్క్ చుట్టూ 7 ఫ్లైఓవర్లు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో సిగ్నల్ ఫ్రీ జంక్షన్‌లు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని సీపీ సజ్జనార్ వెల్లడించారు. హెచ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా కేబీఆర్ పార్కు వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. కేబీఆర్ పార్కు చుట్టూ రానున్న 2 ఏళ్లలో 7 ఫ్లైఓవర్లు, 7 అండర్‌పాస్‌లు అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా రాత్రివేళల్లో పనులు కొనసాగుతాయని తేల్చి చెప్పారు.విశ్వ నగరంగా మారిన హైదరాబాద్‌లో ట్రాఫిక్‌ను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా నియంత్రించేందుకు.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత గత 12 ఏళ్లలో హైదరాబాద్ నగరంలో ఎన్నో ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, స్టీల్ బ్రిడ్జిలను నిర్మించారు. దీంతో రోజురోజుకూ పెరుగుతున్న నగర జనాభాకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో పీక్ అవర్స్‌లో గంటల తరబడి ట్రాఫిక్‌లో వేచిచూడాల్సిన దుస్థితి నగరవాసులకు కలుగుతోంది. అయితే వాటిని కూడా తప్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. భవిష్యత్‌లో పెరగనున్న ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు తీసుకుంటోంది.నగరంలో రానున్న రోజుల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని.. ప్రభుత్వం చేపట్టిన హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్-సిటీ) ప్రాజెక్ట్ పనులు జోరందుకున్నాయి. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 2 లోని ముగ్ధ జంక్షన్ వద్ద నిర్మిస్తున్న స్టీల్ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ శుక్రవారం పరిశీలించారు. జీహెచ్ఎంసీ, మేఘా ఇంజినీరింగ్ ప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి సజ్జనార్ ఆ ప్రాంతాన్ని పర్యవేక్షించారు.హైదరాబాద్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ లేని రోడ్ల వ్యవస్థను తీసుకురావడమే లక్ష్యంగా ఈ ఫ్లైఓవర్



పనులు జరుగుతున్నట్లు సజ్జనార్ వెల్లడించారు. మరీ ముఖ్యంగా కేబీఆర్ పార్కు చుట్టూ సిగ్నల్ ఫ్రీ జర్నీ కోసం రానున్న 2 ఏళ్లలో మొత్తం 7 ఫ్లై ఓవర్లు, 7 అండర్ పాస్‌లను నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, జీహెచ్ఎంసీ, పోలీసు అధికారుల సమన్వయంతో నగరవాసులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ఫ్లై ఓవర్, అండర్ పాస్‌లను దశలవారీగా నిర్మించనున్నట్లు వివరించారు. శుక్రవారం రాత్రి నుంచే ముగ్ధ జంక్షన్ నుంచి కేబీఆర్ పార్కు వైపు మార్గంలో 6 పిల్లర్ల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.అయితే రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో పగలు ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా కేవలం.. రాత్రి పూటే ముమ్మరంగా పనులు కొనసాగుతాయని సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ పిల్లర్ల పునాదులు పూర్తి అయ్యే వరకు మాత్రం వాహనదారులకు ఇబ్బంది ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత యథావిధిగా వాహనాల రాకపోకలు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక హెచ్ సిటీ ప్రాజెక్ట్ పూర్తి అయితే కేబీఆర్ పార్క్ ప్రాంతంలో పూర్తిగా సిగ్నల్ ఫ్రీ జంక్షన్ అందుబాటులోకి వస్తుందని వివరించారు. దీంతో హైదరాబాద్ నగరంలోని సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ ప్రాంతాలకు వేగంగా, సాఫీగా ప్రయాణించే అవకాశం ఉంటుందని తెలిపారు.అయితే ఈ నిర్మాణ పనుల కారణంగా ఆయా మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు తప్పవని సజ్జనార్ తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో పెట్టుకుని వాహనదారులు తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని హితవు పలికారు. రద్దీ నివారణకు ప్రజా రవాణాను ఉపయోగించుకోవాలని సూచించారు. పనులు ప్రారంభమైన తర్వాత ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేస్తామని తెలిపారు. నగర అభివృద్ధి కోసం చేపట్టే ఈ నిర్మాణ పనులకు నగరవాసులు అధికారులకు సహకరించాలని సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

# మైండ్ గేమ్ ఆలోచనలో గులాబీ బాస్

**హైదరాబాద్ :** తెలంగాణ రాజ్యసభ ఎన్నికల చదరంగంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ ఎత్తుగడలకు పదును పెడుతున్నాయి. సంఖ్యాబలం తక్కువగా ఉన్నా సరే పోటీకి దిగడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని బీఆర్ఎస్ భావిస్తుండగా, క్లీన్ స్వీప్ చేయాలని కాంగ్రెస్ పట్టుదలగా ఉంది. అసెంబ్లీలో ఉన్న 119 మంది ఎమ్మెల్యేల లెక్కల ప్రకారం ఒక్కో అభ్యర్థి గెలవడానికి దాదాపు 60 ఓట్లు అవసరం. ప్రస్తుతం బీఆర్ఎస్‌కు ఉన్న బలం రీత్యా గెలుపు సాధ్యం కాకపోయినా, ఒక మైనార్టీ అభ్యర్థిని పోటీలో నిలబెట్టడం ద్వారా కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలో పడేయాలని చూస్తున్నారు. ఒకవేళ తమ అభ్యర్థికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఓటు వేస్తే, మైనార్టీల వ్యతిరేకిగా ముద్ర వేయవచ్చనేది ప్రతిపక్ష పార్టీ ఆలోచన. ఈ ఎత్తుగడ ద్వారా కాంగ్రెస్ తన అభ్యర్థుల ఎంపికలో మార్పులు చేసుకునేలా ఒత్తిడి తేవడమే ప్రధాన లక్ష్యం.బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలను ఇరకాటంలో పెట్టడం కూడా ఈ పోటీ వెనుక ఉన్న మరో ఉద్దేశం. రాజ్యసభ ఎన్నికల ప్రక్రియలో పార్టీలు విప్ జారీ చేసే అధికారం కలిగి ఉంటాయి. అయితే, ఓటింగ్ రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగుతుంది. ఎవరు ఎవరికి ఓటు వేశారనేది పార్టీ ఏజెంట్లకు స్పష్టంగా తెలుస్తుంది. పార్టీ ఆదేశాలను ఉల్లంఘించి ఓటు వేస్తే పదవి పోతుందనే భయం ఒకవైపు, సొంత పార్టీకి వ్యతిరేకంగా వెళ్లలేని పరిస్థితి మరోవైపు ఫిరాయింపు ఎమ్మెల్యేలను వెంటాడుతున్నాయి. విప్ ఉల్లంఘనపై అనర్హత వేటు పడుతుందా లేదా అనే అంశంపై సుప్రీంకోర్టులో గతంలో భిన్నమైన తీర్పులు ఉన్నా, రాజకీయంగా వారిని దోషులుగా నిలబెట్టాలని బీఆర్ఎస్ ఆశిస్తోంది.ప్రస్తుతం శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి 64 మంది సొంత ఎమ్మెల్యేలు ఉండగా, బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారితో కలిపి ఆ సంఖ్య 73కి పెరిగింది. ముగ్గురు పోటీలో ఉంటే రెండు స్థానాలను గెలవడానికి కావాల్సిన ఓట్లు సుమారు 80



ఓట్లు. మజ్లిస్ మద్దతుతో సాధించడం పెద్ద కష్టమేమీ కాదు. మజ్లిస్ పార్టీ మద్దతు కూడా కాంగ్రెస్‌కే ఉండే అవకాశం ఉండటంతో సంఖ్యాపరంగా అధికార పార్టీకి ఎటువంటి ఢోకా లేదు. బీఆర్ఎస్ పోటీ పెడితే మాత్రం ప్రతి ఓటును జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉంటుంది. ఏమాత్రం తేడా వచ్చినా అది ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడిని పెంచుతుందిగెలుపు అవకాశాలు లేవని తెలిసినా బీఆర్ఎస్ మైనార్టీ కార్డును ప్రయోగించడం వెనుక ఆత్మప్రబోధానుసారం ఓటు అనే అంశాన్ని తెరపైకి తెచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ లోని అసమ్మతి నేతలు, మైనార్టీ అభ్యర్థి పట్ల సానుభూతి ఉన్నవారు తమకు ఓటు వేస్తారని బీఆర్ఎస్ ఆశిస్తోంది. ఇది కేవలం గెలుపు కోసం చేసే ప్రయత్నం కంటే కూడా, కాంగ్రెస్ పార్టీలో చీలికలు ఉన్నాయని నిరూపించడానికి చేసే ఒక రాజకీయ ప్రయోగం. ఒకవేళ కాంగ్రెస్ లోని మైనార్టీ ఎమ్మెల్యేలు లేదా ఇతర నేతలు ఈ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేస్తే అది బీఆర్ఎస్‌కు పెద్ద విజయంగా మారుతుంది.ఈ రాజ్యసభ ఎన్నికలు కేవలం సభ్యుల ఎంపికతో ముగిసేవి కావు. వీటి ఫలితం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా ప్రభావం చూపుతుంది. మైనార్టీ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి కాంగ్రెస్ పడే తపన, వారిని ఇబ్బంది పెట్టడానికి బీఆర్ఎస్ వేసే ఎత్తుగడలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తాయి. అభ్యర్థుల ఖరారు నుండి ఓటింగ్ ముగిసే వరకు ప్రతి అడుగు అత్యంత కీలకంగా మారనుంది. అంతిమంగా ఈ యుద్ధం సంఖ్యాబలానికి, సామాజిక వ్యూహాలకు మధ్య జరుగుతున్న పోరాటంగా మిగిలిపోనుంది.

## ప్రజారోగ్య వ్యవస్థపై ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

సమగ్రంగా నమోదు చేయనున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన పరికరాలు, ఔషధాలు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నారు. మార్చి నెలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గైనకాలజీ, పిల్లల వైద్యం, కంటి, ఎముకలు, దంత నిపుణులతో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారు. 33 ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో వృద్ధుల కోసం ప్రత్యేక స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. రక్తహీనత, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి ఐరన్ మాత్రలు పంపిణీ చేయనున్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు కంటి పరీక్షలు, టీకాలు, పోషకాహారం అందించనున్నారు. ఏప్రిల్ తొలి పక్షంలో క్యాన్సర్ సంరక్షణకు ప్రత్యేక దృష్టి సారించి, క్యాన్సర్‌ను నోటిఫైడ్ వ్యాధిగా గుర్తించడం, రాష్ట్ర స్థాయి క్యాన్సర్ రిజిస్ట్రీ ఏర్పాటు, జిల్లా డే-కేర్ కేంద్రాల్లో కీమోథెరపీ సేవలను విస్తరించడం వంటి చర్యలు చేపడతారు. ఏప్రిల్ మధ్య నుంచి మే మధ్య వరకు టిబి కేసుల గుర్తింపు, డెంగ్యూ, వడదెబ్బ, అతిసారం వంటి సీజనల్ వ్యాధులపై విస్తృత స్క్రీనింగ్ నిర్వహిస్తారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోని ప్రధాన ఆసుపత్రుల్లో వడదెబ్బ చికిత్స గదులు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారు. మే 16 నుంచి జూన్ 9 వరకు పట్టణ పీహెచ్‌సీలను పాలీ క్లినిక్‌లుగా అప్‌గ్రేడ్ చేసి, ఐటీడీఏ ప్రాంతాల్లో సికిల్ సెల్, థలసీమియా స్క్రీనింగ్ కోసం మొబైల్ మెడికల్ యూనిట్లను ప్రవేశపెడతారు. పాఠశాలలు, హాస్టళ్లలో ఆహార భద్రత తనిఖీలు నిర్వహించి హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులపై అవగాహన పెంచనున్నారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిషన్ పురోగతిని ప్రజల ముందుకు తీసుకువస్తారు. జూన్ 7న ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## పీఠానికి కేటాయించిన భూముల్లో జలమండలి నిర్మాణ పనులు చేపట్టవద్దు

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ ఫైర్ అయినట్లు సమాచారం. కాగా, 2019లో తెలంగాణలో విశాఖ శ్రీశారదా పీఠానికి అప్పటి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది. విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూపాయికే కట్టబెట్టడంపై ఆ సమయంలో చర్చలు నడిచాయి. ఈ భూమి కేటాయింపు పీఠం యొక్క ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం జరిగిందని, ఇది ఆ పీఠం విజ్ఞప్తి మేరకే జరిగినట్లు తెలుస్తోంది.

**బీఆర్ఎస్ ధ్వజం**

శారదా పీఠం భూములు అంశానికి సంబంధించి రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ ధ్వజమెత్తింది. తెలంగాణలో ఇళ్లు కూల్చడం అయిపోయిందని, ఇక దేవాలయాలు కూల్చడానికి కాంగ్రెస్ నేతలు సిద్ధమయ్యారంటూ హరీష్ రావు విమర్శించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండటం ఇష్టం లేదా అంటూ ప్రశ్నించారు.

## విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయండి

-మొదటిపేజీ తరువాయి

నివేదిక ఇస్తే ఒరిగేదేముంది?ఉపాధ్యాయులారా మీకు అండగా బీజేపీ ఉంటుంది.ఇండ్ల కూల్చివేతలో రేవంత్ రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయం..మావోయిస్టుల విషయంలో రేవంత్ రెడ్డిది ద్వంద్వ వైఖరిఅర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారు లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. శనివారం హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మి నారాయణ, మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పు భాష తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టింది. విద్యాశాఖకు గత రెండేళ్ల నుండి మంత్రి లేరు. గత ప్రభుత్వంలోనూ విద్యాశాఖలో స్కావెంజర్లు లేరు. పేద విద్యార్థుల ఆశలు కలగానే మిగిలిపోతున్నాయ్. స్కూళ్లు ఉన్న చోట టీచర్లు లేరు. టీచర్లు ఉన్న చోట విద్యార్థులు లేరు. అందరూ ఉన్న చోట కనీస సదుపాయాలు లేవు. డ్రాపవుట్స్ సంఖ్య పెరుగుతోంది. విద్యార్థులకు ప్రోత్సాహకం లేదు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుదామంటే ఫీజులు భరించలేని పరిస్థితి. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వలేని దుస్థితి. ఉద్యోగులకు డీఏలు ఇవ్వరు. బకాయిలు ఇవ్వరు. రిటైర్డ్ ఉపాధ్యాయులకు రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ఇవ్వరు. విద్యా రంగం ఇన్ని సమస్యలతో కునారిల్లుతుంటే,విద్యా వ్యవస్థను ఏ విధంగా మెరుగుపర్చాలనే సోయి లేకుండా విద్యా కమిషన్ పూర్తి భిన్నంగా నివేదిక ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అసలు విద్యారంగంపై అవగాహనే లేదు. విద్యా కమిషన్ లో విద్యావేత్తలు లేరు. విద్యా రంగ నిపుణులు లేరు. కనీసం విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులతో, విద్యా వేత్తలతో కూడా మాట్లాడిన దాఖలాల్లేవు. ఇవేమీ చేయకుండా ప్రభుత్వానికి ఆర్థిక భారం అవుతుందనే సాకుతో టీచర్ల జీతాల్లో కోత పెట్టాలని చెప్పడం విడ్డూరం.ప్రపంచంలో ఆదర్శవంతమైన విద్యను అందిస్తున్న దేశం ఫిన్ ల్యాండ్. ఆ దేశంలో ఉపాధ్యాయులకు, ప్రొఫెసర్లకు మాత్రమే అత్యధిక జీతాలు అందిస్తున్నారు. అందుకే విద్యలో ప్రపంచంలోనే అన్ని దేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా ఉపాధ్యాయుల జీతాలను తగ్గించాలని చెప్పడమేంటి? జీతాలు తగ్గిస్తే విద్యా రంగ వ్యవస్థ బాగుపడుతుందా? దేని ప్రకారం జీతాలు తగ్గించాలని సిఫారసు చేశారు? ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే వాళ్లంతా పేద పిల్లలే. అట్లాంటి పిల్లలు 35 మార్కులొస్తే పాస్ అయ్యే అవకాశముంది. కానీ ఆకునూరి మురళీ కమిషన్ మాత్రం 35 నుండి 45 మార్కులకు పెంచడం దుర్మార్గం. దీనివల్ల పేద పిల్లలంతా ఇక ఉన్నత విద్యకు వెళ్లలేరు. స్కూల్ స్థాయికే పరిమితమై ఆగిపోతారు.విద్యా రంగానికి ఏళ్ల తరబడి సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు సీనియారిటీ ఆధారంగా హెడ్మాస్టర్ గా ప్రమోషన్ ఇస్తున్నారు. కమిషన్ మాత్రం అందుకు భిన్నంగా నేరుగా హెడ్మాస్టర్ పోస్టుకు పరీక్షలు నిర్వహించాలని చెప్పడం విడ్డూరం. ఆకునూరు మురళి అర్బన్ నక్సలైట్ భావజాలం. ఆయన ఆధ్వర్యంలో కమిషన్ వేయడాన్ని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలోని కమిషన్ ద్వారా నివేదిక తెప్పించుకుని ప్రభుత్వం ఏం సాధించింది.

## టీచర్లకు గట్టి షాక్.. ప్రమోషన్లు కట్.. పనిచేస్తేనే ముందుకు

**హైదరాబాద్ :** ప్రభుత్వం ఉద్యోగం వచ్చిందంటే లైఫ్‌సెట్ రా.. అంటారు. ఎందుకంటే రాజ్యాంగం వారికి అలాంటి భద్రత కల్పించింది. కానీ ప్రైవేటులు ఎలాంటి రక్షణ ఉండదు. పనిచేస్తే చేయించుకుంటారు. లేదంటే తీసిపడేసి మరొకరిని పెట్టుకుంటారు. కానీ, ప్రభుత్వ ఉద్యోగులు పని చేసినా.. చేయకపోయినా.. తొలగించడం ఉండదు. మహా అయితే సస్పెండ్ చేస్తారు. తర్వాత తిరిగి తీసుకుంటారు. ఇక పదోన్నతులు అయితే.. సీనియారిటీ పెరిగే కొద్ది వస్తుంది. ఇందులోనూ రిజర్వేషన్లు ఉంటే ఇంకా తొందరగా వస్తుంది. ఇక ప్రభుత్వ విద్య గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. 99 శాతం మంది టీచర్లకే తాము చెప్పే చదువుపై నమ్మకం లేదు. అందుకే తమ పిల్లలను ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లకు పంపుతారు. ఇక సర్కార్ బడికి వచ్చే పిల్లలకు మాత్రం ఏదో చెప్పాలి కాబట్టి అన్నట్లుగా పాఠాలు చెబుతుంటారు.తెలంగాణలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేలా చర్యలు చేపడుతోంది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ఈ క్రమంలో ఇప్పటికే విద్యావిధానంలో మార్పులు చేసింది. అడ్మిషన్లు పెంచే బాధ్యత ఉపాధ్యాయులకు అప్పగించింది. ఇక ఉపాధ్యాయుల పదోన్నతుల విషయంలోనూ కీలక నిర్ణయం తీసుకుంది. సీనియారిటీ ఆధారంగా ఉపాధ్యాయులకు ఇచ్చే పదోన్నతులు రద్దు చేసింది. ఇకపై పనితీరు ఆధారంగానే ప్రోత్సాహకాలు, పదోన్నతులు ఇవ్వాలని నిర్ణయించింది. ఐదేళ్లకు ఒకసారి ఉపాధ్యాయుల పనితీరును మూల్యాంకనం చేస్తారు.పనితీరు మెరుగుపడకపోతే, రెండేళ్ల సమయం ఇచ్చి సర్వీస్ నుంచి తొలగించే నియమాలు రూపొందించాలని కమిషన్ సూచించింది. ఈ నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టేబుల్ మీద ఉంచింది. విద్యా రంగంలో నెలకొన్న నిర్లక్ష్యం, ప్రభుత్వ పాఠశాలలపై సడలిన విశ్వాసాన్ని పునరుద్ధరించడమే ఈ కొత్త నిబంధనల లక్ష్యంఈ సూచనలు తెలంగాణ విద్యా వ్యవస్థకు విప్లవాత్మక మలుపు తిప్పుతాయి. ప్రస్తుతం సేవా కాలం ఆధారంగా పదోన్నతులు వచ్చే వ్యవస్థ ఉపాధ్యాయుల్లో ఉత్సాహాన్ని తగ్గిస్తోంది. పనితీరు మూల్యాంకనం ద్వారా బాధ్యతను పెంచడం విద్యార్థుల ప్రయోజనానికి దారితీస్తుంది.

# సైబర్ నేరగాళ్ల పనిపడుతున్న పోలీసులు

**హైదరాబాద్ :** మొన్న ఆపరేషన్ ఆక్టోపస్.. ఇప్పుడు ఆపరేషన్ క్రాక్డౌన్ పేరుతో సైబర్ నేరస్థుల పని పడుతున్నారు తెలంగాణ పోలీసులు. ఇటీవల 16 రాష్ట్రాల్లో భారీ ఆపరేషన్ చేపట్టిన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్.. ఇప్పుడు సొంత స్టేట్పై గుర్తిపెట్టింది. మ్యూల్ అకౌంట్స్పై తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసుల ఆపరేషన్ కంటిన్యూ అవుతోంది. ఇటీవల దేశవ్యాప్తంగా ప్యాన్ ఇండియా ఆపరేషన్ నిర్వహించింది తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీస్ వింగ్. ఏకకాలంలో 16 రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించి.. అతిపెద్ద సైబర్ క్రైమ్ ముఠాను పట్టుకున్నారు. ఆక్టోపస్ పేరుతో నిర్వహించిన ఈ ఆపరేషన్లో వందమందికి పైగా సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు. ఆక్టోపస్ పేరుతో నిర్వహించిన ఈ ఆపరేషన్లో హైదరాబాద్ కేంద్రంగా మ్యూల్ అకౌంట్స్ బండారం బయటపడింది. నకిలీ వ్యాపార సంస్థల పేర్లతో మ్యూల్ బ్యాంక్ ఖాతాలు తెరిచి సైబర్ మోసాలకు పాల్పడుతున్న వారి గుట్టురట్టైంది. సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. నిందితుల్లో జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్కు చెందిన బ్రాంచ్ మేనేజర్, సేల్స్ మేనేజర్ కూడా ఉన్నారు. వారితో పాటు మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించినట్లు సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపారు. విచారణలో అసలు సంచలన విషయాలు వెల్లడయ్యాయన్నారు. హైదరాబాద్ పాతబస్తీ పహాడీ షరీఫ్కు చెందిన జవ్వాద్ ఖాద్రీ రిఫాయి, మహమ్మద్ నౌషాద్ సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సైబర్ నేరగాళ్లకు బ్యాంక్ ఖాతాలను సమకూర్చేందుకు పథకం పన్నారు. ఇందులో భాగంగా ఒక షట్టర్ను అద్దెకు తీసుకుని, 'స్టార్ అగ్రో ఇండస్ట్రీస్' పేరుతో నకిలీ అద్దె ఒప్పందాలు, తప్పుడు వ్యాపార పత్రాలను



సృష్టించారు. ఈ నకిలీ పత్రాల ఆధారంగా జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేల్స్ మేనేజర్ పాముల ప్రణవరాజ్, బ్రాంచ్ మేనేజర్ శంకర్ రాథీ సహకారంతో కరెంట్ ఖాతా ప్రారంభించారు. ఖాతా తెరిచిన వెంటనే నకిలీ కంపెనీకి ఏటీఎం కార్డు, చెక్ బుక్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలతో పాటు సిమ్ కార్డును కూడా సైబర్ మోసగాళ్లకు అప్పగించారు. దీంతో పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడ్డట్లు డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపారు. దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 2025లో ఈ ఖాతా ద్వారా సుమారు రూ. 6.67 లక్షల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. నిందితులు పరారీలో ఉండగా, ఫిబ్రవరి 26, 2026న పక్కా సమాచారంతో వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. సైబర్ క్రైమ్స్ పోలీసు విచారణలో.. సదరు బ్యాంకు శాఖలోనే దాదాపు 30కి పైగా మ్యూల్ ఖాతాలు తెరిచినట్లు నిందితులు అంగీకరించారు. ఈ ముఠా వెనుక ఉన్న ఇతర సభ్యులను, బాధితుల వివరాల కోసం దర్యాప్తు చేస్తామని డీసీపీ చెప్పారు. డబ్బు కోసం బ్యాంక్ ఖాతాలు, కేవైసీ పత్రాలను ఇతరులకు ఇవ్వడం తీవ్రమైన నేరమని పోలీసులు హెచ్చరిస్తున్నారు. బ్యాంకు సిబ్బంది నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు

# కేరళ కోసమే ఖమ్మం కూల్చివేతలు..

**హైదరాబాద్ :** వెయ్యి కోట్ల వేటకు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను సమిధలుగా మార్చుతున్నదా? కేరళ ఎన్నికలకు మూటల సర్దుబాటు కోసమే ఖమ్మంలో బుల్డోజర్లు కదంతొక్కాయా? ఇద్దరు మంత్రులు గీసిన స్కెచ్కు ముఖ్యనేత మద్దతు ఇచ్చారని, ఫలితంగానే వెలుగుమట్లలోని పేదల ఇండ్లు నేలమట్టమై, వారి జీవితాల్లో చీకట్లు అలుముకున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఖమ్మం పట్టణంలోనే అత్యంత విలువైనవిగా మారిన భూదాన్ భూములపై ఓ మంత్రి కుటుంబానికి చెందిన కన్స్ట్రక్షన్ కంపెనీ కన్నుపడిందని, మరో మంత్రికి చెందిన భూములు కూడా బినామీల పేరుతో సమీపంలోనే ఉన్నట్టు చెప్పుకొంటున్నారు. దీంతో పేదలను తరలిస్తే రూ.35 కోట్లు సర్దుతానని ఒక మంత్రి, ఖాళీచేసిన భూమిని తాను సూచించిన కన్స్ట్రక్షన్ కంపెనీకి అప్పగిస్తామని హామీ ఇస్తే తక్షణమే రూ.100 కోట్లు సర్దుతానని మరో మంత్రి ముఖ్యనేతకు ఆఫర్ ఇచ్చినట్టు చర్చ జరుగుతున్నది. మొత్తంగా రూ.135 కోట్ల ఎరకు పడిపోయిన ముఖ్యనేత రాత్రికి రాత్రే పేదల ఇండ్లపైకి బుల్డోజర్లను పంపినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

**ఇద్దరు మంత్రులు గీసిన స్కెచ్**

ఖమ్మం కొత్త కలెక్టరేట్ కట్టడం, నాగ్పూర్-అమరావతి గ్రీన్ఫీల్డ్ హైవే నిర్మాణంతో రఘునాథపాలెం మండలం వెలుగుమట్ల గ్రామ శివారులోని 147, 148, 149 సర్వే నంబర్లలో ఉన్న 60 ఎకరాల భూ మి ధరకు రెక్కలొచ్చాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎకరం రూ.8 కోట్లు పలుకుతుందని అంచనా. ఆ ప్రాంతంలో కలెక్టరేట్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధంచేసిన సమయంలోనే ఒక మంత్రి తనతోపాటు తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులతో వెలుగుమట్లలో భూములు కొనుగోలు చేయించినట్టు తెలుస్తున్నది. ఆయన బీఆర్ఎస్ ప్రభుత్వంలోనూ మంత్రిగా పనిచేశారని, అందుకే కలెక్టరేట్ ఎక్కడ కట్టబోతున్నారో ఆయనకు ముందుగానే తెలిసి, పెట్టుబడులు పెట్టించారని అంటున్నారు. దీంతో భూదాన్ భూములకు ఆనుకొని ఇరువైపులా సదరు మంత్రికి, ఆయన అనుచరులకు కలిపి 46 ఎకరాల భూమి ఉన్నట్టు చర్చ జరుగుతున్నది. భూదాన్ భూముల్లో పేదల ఇండ్లు, గుడిసెలు ఉండటంతో ఆయన భూములకు ఆశించిన ధర రావడం లేదని ఆందోళన చెందినట్టు తెలిసింది. మరోవైపు 60 ఎకరాల భూదాన్ భూములపై మరో మంత్రి కుటుంబానికి చెందిన కన్స్ట్రక్షన్ కంపెనీకి కన్నుపడ్డట్టు తెలిసింది. ఆ భూమిలో విల్లాలు కట్టి అమ్మితే రూపాయి పెట్టుబడికి రూ.100 లాభం వస్తుందని అంచనా వేసుకుంటున్నట్టు తెలిసింది. దీంతో ప్రభుత్వ భూమిలో ఉన్న గుడిసెలను తొలగించాలని మంత్రులు అనేకసార్లు ముఖ్యనేత దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. నిరుపేదలను ఖాళీ చేయించాలంటూ ఒక మంత్రి అనుచరులు కోర్టుల్లో కేసులు కూడా వేశారని చెప్తున్నారు.

**ముందుగా రాయబారాలు**

వాస్తవానికి వెలుగుమట్లలో నిరుపేదలు 15 ఏండ్ల నుంచి గుడిసెలు వేసుకొని, శక్తిమేర ఇండ్లు కట్టుకొని నివసిస్తున్నారు. అలాంటి వారిని వెళ్లగొట్టడం అంత సులువు కాదని



మంత్రులు తొలుత గ్రహించినట్టు తెలిసింది. బలప్రయోగం కంటే మంచితనంతోనే ఖాళీ చేయించాలని ప్రణాళికలు వేసినట్టు సమాచారం. ముందుగా వారి అనుచరులను పంపి గుడిసెలు ఖాళీ చేసిన వారికి ఇందిరమ్మ ఇండ్లతోపాటు, రూ.5 లక్షల ఆర్థిక సహకారం అందిస్తామని, ప్రభుత్వంతో చర్చించి మరికొంత సాయం ఇప్పిస్తామని బేరసారాలు నడిపినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే 15 ఏండ్లుగా అక్కడే నివాసం ఉంటున్న కాలనీవాసులు తాము ఖాళీ చేయబోమంటూ తేల్చిచెప్పినట్టు సమాచారం.

**ఒక్క దెబ్బకు రూ.135 కోట్లు**

ఇటీవల కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలు ముఖ్యనేతతోపాటు ఇతర నేతలను ఢిల్లీకి పిలిచి కేరళ ఎన్నికలకు మూటలు సర్దే బాధ్యతను అప్పగించినట్టు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అందరికీ కలిపి రూ.1,000 కోట్ల భారం మోపారని, ఇందులో ఒక్కో మంత్రికి రూ.35 కోట్లు టార్గెట్ పెట్టారని కాంగ్రెస్ పార్టీలోనే చర్చ జరుగుతున్నది. ఈ నేపథ్యంలో ముఖ్యనేత ఇటీవల హైదరాబాద్లో సమావేశమై నిధుల సేకరణపై సహచర నేతలతో చర్చించినట్టు సమాచారం. ఈ సందర్భంగా ఒక మంత్రి కల్పించుకొని తన వద్ద నగదు లేదని, భూములు ఉన్నా వాటికి విలువ లేదని నిట్టూర్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది. భూదాన్ భూముల నుంచి గుడిసెలు తొలగిస్తే తన భూమికి ధర పలుకుతుందని, అలా చేస్తే రూ.35 కోట్లు సర్దడానికి తనకు అభ్యంతరం లేదని చెప్పినట్టు సమాచారం. ఇదే సమయంలో మరో మంత్రి స్పందిస్తూ.. భూదాన్ భూములను ఖాళీ చేయిస్తే 60 ఎకరాలు ఆధీనంలోకి వస్తాయని, దానిని తన కుటుంబానికి చెందిన ప్రైవేట్ కన్స్ట్రక్షన్ కంపెనీకి అప్పగించాలని, సరే అంటే తక్షణమే రూ.100 కోట్లు సర్దుబాటు చేస్తానని ఆఫర్ ఇచ్చినట్టు తెలిసింది. ఇద్దరు మంత్రులు కలిపి రూ.135 కోట్లు ఇస్తామని చెప్పడంతో ముఖ్యనేత మరో ఆలోచన లేకుండా వారి ప్లాన్కు సరే అన్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఫలితంగానే రాత్రికి రాత్రే పేదల ఇండ్లపైకి బుల్డోజర్లు పంపినట్టు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

**1,000 కోట్ల కోసమే రేవంత్ అరాచకం**

గాంధీ కుటుంబానికి 1,000 కోట్ల రూపాయలు పంపుతానని ప్రామిస్ చేసిన సీఎం రేవంత్రెడ్డి..అందుకోసం అరాచకపర్వానికి తెరలేపారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. పేదల ఇండ్లను కూల్చి, భూ ములు అమ్మకానికి పెట్టి నగదు సిద్ధం చేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇండ్లు కూల్చివేయడంతో శిథిలమై గాజాను తలపిస్తున్న డ్రోన్ చిత్రాన్ని శుక్రవారం ఎక్స్లో పోస్టు చేసి కాంగ్రెస్ సర్కార్ దుర్మార్గాలను కండ్లకు కట్టారు. పేదల ఇండ్లు నేలమట్టం చేస్తున్న సీఎం రేవంత్రెడ్డి..హైదరాబాద్లో రెండో ప్యాలెస్ కట్టుకుంటున్నారని దుయ్యబట్టారు. ఓవైపు బడుగుజీవుల నివాసాలను పెకిలించి వేస్తూ.. మరో వైపు తన కోట గోడలకు తొమ్మిది కోట్లు ఖర్చుచేస్తున్నారని మండిపడ్డారు. 'ఆయన బాటలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మూడో ఇల్లు కట్టుకుంటున్నడు.. మరో కీలక మంత్రి పొంగులేటి పదో కంపెనీ పెట్టి కోట్లకొద్దీ కమీషన్లు దండుకుం టున్నడు..ఇది ప్రభుత్వం కాదు..ఫక్తు రియల్ ఎస్టేట్ కంపెనీ..వీళ్లు పక్కా రియల్ ఎస్టేట్ బ్రోకర్లు' అంటూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సీఎం, మంత్రులు విలాసవంతమైన జీవితాలు గడుపుతూ పేదల బతుకులను రోడ్డుపాలు చేస్తున్నారని మండిపడ్డారు.

# కోరుట్లలో అగ్ని ప్రమాదంలో ఇళ్లు దగ్ధం.. రూ.ఆరు లక్షల ఆస్తి నష్టం

**కోరుట్ల :** కోరుట్ల పట్టణంలోని హాజీపురా కాలనీకి చెందిన రజియోద్దీన్ అనే వ్యక్తి ఇంటిలో శనివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో సుమారు రూ.ఆరు లక్షల మేర ఆస్తి నష్టం సంభవించింది. బాధిత కుటుంబసభ్యులు, మెట్పల్లి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కృష్ణకాంత్ కథనం ప్రకారం.. కోరుట్ల పట్టణంలోని హాజీపురా కాలనీకి చెందిన రజియోద్దీన్ ఇంటిలో ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన కుటుంబసభ్యులు ఇంటి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలు ఉధృతంగా వ్యాప్తించి కిచెన్, బెడ్ రూమ్ లోని బట్టలు, మంచాలు, కిటీకీలు, దర్వాజలు, ఫ్రిజ్లు, ఏసీలు, ఇతర విలువైన సామగ్రి కాలిబూడిదయ్యాయి. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసేలోపు ఇంటిలోని సామగ్రి కాలిపోయినట్లు రజియోద్దీన్ వాపోయాడు. సుమారు రూ.6 లక్షల మేర ఆస్తి నష్టం కలిగిందని తెలిపాడు. మెట్పల్లి అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలు, ఆస్తి అంచనా వివరాలను నమోదు చేసుకున్నట్లు ఫైర్ ఆఫీసర్ కృష్ణహరి తెలిపారు.



## కన్నతల్లిని కడతేర్చిన కసాయి కొడుకు

**పెన్షన్ డబ్బులు, ఆస్తి వివాదం నేపథ్యంలో దారుణం**

**హత్యను ప్రమాదకంగా చిత్రకరించేందుకు మృతదేహంపై నూనె పోసి నిప్పంటించిన కొడుకు**



**వాస్తవ నేస్తం,కోటగిరి :** మద్యం మత్తు మరో నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. కంటికి రెప్పలా కాపాడాల్సిన కొడుకే కాలయముడై కన్నతల్లిని హతమార్చిన ఘటన నిజాంబాద్ జిల్లాలోని కోటగిరి గ్రామంలో కలకలం రేపింది. పెన్షన్ డబ్బులు, ఆస్తి వివాదం ఈ దారుణానికి కారణమైనట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. గ్రామానికి చెందిన పద్మశాలి మానాజీ (45) మద్యానికి బానిసయ్యాడు. తన తల్లి పద్మశాలి భూమవ్వ (70)కు వచ్చే వృద్ధాప్య పెన్షన్ డబ్బులు, అలాగే ఉన్న ఇంటిని అమ్మాలని నిత్యం ఒత్తిడి తెచ్చేవాడని స్థానికులు తెలిపారు. ఈ విషయమై తరచూ తల్లి--కొడుకుల మధ్య ఘర్షణలు జరుగుతున్నట్లు సమాచారం. శుక్రవారం రాత్రి సమయంలో మళ్లీ ఇదే అంశంపై వాగ్వాదం చెలరేగింది. మద్యం మత్తులో ఆవేశానికి లోనైన మానాజీ, ఇంట్లో ఉన్న ఖాళీ మద్యం సీసాతో తల్లి తలపై బలంగా కొట్టినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం రోకలి కర్రతో మరికొన్ని సార్లు దాడి చేయడంతో భూమవ్వ అక్కడికక్కడే మృతి చెందినట్లు వెల్లడించారు. హత్యను ప్రమాదంలా చూపించేందుకు అర్ధరాత్రి సమయంలో మృతదేహంపై దీపం నూనె పోసి నిప్పంటించినట్లు విచారణలో తేలింది. ఈ ఘటనలో మృతురాలి మెడ భాగం, కాళ్లు మోకాళ్ల వరకు కాలిపోయాయి. మృతురాలి బంధువు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు స్థానిక ఎస్సై సునీల్ తెలిపారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రామంలో ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించగా, మద్యపాన దుష్ప్రభావాలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. జిల్లాలో మొత్తం 10,928 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, ఇందుకోసం 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల విధులకు సంబంధించి 52 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 52 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 13 మంది సి-కస్టోడియన్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు శాఖ ద్వారా 144 సెక్షన్ అమలు చేస్తూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, అలాగే సమీపంలోని జిరాక్స్ సెంటర్లను పరీక్షా సమయంలో మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా పత్రాల రవాణాకు, ఫ్లయింగ్ స్క్వాడ్ల కోసం తగిన వాహనాలను సిద్ధం చేయాలని రవాణా శాఖా అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రతను దృష్ట్యా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా అన్ని పరీక్షా కేంద్రాలలో తాగునీటి సౌకర్యం కల్పించాలని, ప్రతి కేంద్రంలో ఓఆర్ఎస్ (రా=రా) ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ట్రాన్స్ కో అధికారులకు సూచించారు. విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా బస్సు వేళలను సర్దుబాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఆర్టీసీ, వైద్య, విద్యుత్, పోలీస్, రవాణా, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

**సిద్దిపేట :** జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులతో పలు అంశాల గురించి పశువుల డాక్టర్ల తో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారుఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు.కేంద్ర ప్రభుత్వం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ మాంసం ఉత్పత్తి పెంచడమే కాకుండా తద్వారా ఉపాధి కోసం ఎదురుచూసే వారికి ఆదాయం పెంపొందించేందుకు రైతులకు గుర్తించాలని తెలిపారు. జిల్లాలో పశు సంపద ను ప్రతి రైతును కలిసి పశువులకు ఎన్ డి ఎల్ ఎం యాప్ లో ఆధార్ సీడింగ్ ప్రక్రియ రోజు వారిగా ఒక పూర్తి చెయ్యాలని తెలిపారు. 8వ విడత ఎఫ్ఎండి వాక్సినేషన్ మార్చి 2026 లో పూర్తి చెయ్యాలని తెలిపారు.పశు ఔషద విక్రయ కేంద్రాల ఏర్పాటు, పిఎఫ్ఎంఎస్ ఎఫ్ఎండి వ్యాక్సినేషన్ రెమ్యూనరేషన్ పబ్లిసిటీ ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్, ఇంటిగ్రేటెడ్ శాంపిల్ సర్వీస్ స్కీం, నేషనల్ ఆర్టిఫిషియల్ ఇన్ సేమినేషన్ ప్రోగ్రాం మరియు సెక్స్ స్టోరేజ్ సిమెంట్ ప్రోగ్రామ్స్ లను సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు.పశు వైద్యశాలలో డాక్టర్లు రైతులకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని పశువులకు మంచి వైద్యం, వ్యాక్సిన్లు వెయ్యాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## స్వామిజి అనుమతితోనే ఆశ్రమం తరలింపు ఎంపి చామాల

**గాంధీ భవన్ :** హరీష్ రావుకు,బీజేపీ చీఫ్ రామచందర్ రావుకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో 150 కోట్ల విలువైన కోకా పెట్ భూములు కేవలం ఒక్క రూపాయికే శారదా పీఠానికి భములు ఇచ్చారు. ప్రాధాన్యత కూడిన ప్రాంతాల్లో నచ్చిన వారికోసం భూములను పేలాల లాగ నాయకులు పంచారు. శారదా పీఠం భూమిని వాళ్ళ అనుమతి తో శంషాబాద్ తరలిస్తున్నారు. శారద పీఠం ఉన్న ఏరియాలో మంజీరా నీళ్ల తో ప్రజలకు మంచినీళ్లు అందించడానికి వాటర్ వర్క్స్ జరుగుతున్నవి. కోర్ అర్బన్ ఏరియాలో మెట్రో, మూసి ని అభివృద్ధి చేయడం ప్రజల కోసమే అని అన్నారు. ఎక్కడ అభివృద్ధి జరగొద్దని హరీష్ రావు కేటిఆర్ లు అడ్డు పడుతున్నారు. బావ, బామ్మర్ది హరీష్ రావు, కేటిఆర్ పొజిషన్ ఏందో తెలియదు. మేము అపొజిషన్ అంటున్నారు. మా ప్రభుత్వానికి కూడా భక్తి ,శ్రద్ధలు ఉన్నాయి. వేములవాడ, సమ్మక్క సారక్క దేవాలయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. రాష్ట్రంలో మంచి జరిగితే మళ్ళీ కాంగ్రెస్ కు పట్టం కడతారని హరీష్ రావు, కేటిఆర్ విష బీజాలు వేస్తున్నారని అన్నారు. మీలాగ కమిషన్ల కోసం కాళేశ్వరం కట్టలేదు. గుజరాత్ లో మోడీ సబర్మతి ని అభివృద్ధి చేసినట్లు తెలంగాణ లో మూసి అభివృద్ధి చేయొద్దా? సబర్మతి కి,మూసి కి సంబంధం లేదు అని రామచందర్ రావు అంటుండు. మూసి కి సబర్మతి కి ఎందుకు సంబంధం లేదని అన్నారు. గాంధీ నగర్ లో ఉన్న నది ఒడ్డున ఎన్ని ఇండ్లు తీశారు. మీరు అక్రమంగా తొలగించి వచ్చు కానీ ఇక్కడ చేయకూడదా? బీఆర్ఎస్ మాట్లాడిన గంట తర్వత బీజేపీ మాట్లాడుతుంది. డిల్లికి పోయి ఒక మాట గల్లీ లో ఒక మాట మాట్లాడితే ఎట్లా అని అయన ప్రశ్నించారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com